
సాక్షి చిత్తూరు

శనివారం । 28 । అక్టోబర్ । 2023



జిల్లాలో ఆలయాల మూత

చంద్రగ్రహణం సందర్భంగా శనివారం సాయంత్రం జిల్లాలోని పలు ఆలయాలను మూసివేయనున్నారు. - 8లో



హత్య కేసులో నిందితుల అరెస్ట్

కుప్పంలో ఈ నెల 17వ తేదీన ఓ మహిళను హత్య చేసిన కేసులో నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. - 8లో

మోడల్ పరీక్ష నిర్వహణ తప్పనిసరి



జిల్లాలోని అన్ని పాఠశాల్లో నవంబర్ 3వ తేదీన తప్పనిసరిగా మోడల్ పరీక్ష నిర్వహించాలని డీఈఓ ఆదేశించారు. ఆదేశాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. - 8లో

న్యూస్‌రీల్

సమస్యల పరిష్కారానికే 'చెబుదాం'



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

బంగారుపాళెం: ప్రజా సమస్యలను క్షేత్ర స్థాయిలో తెలుసుకుని, వివరాలు నమోదు చేసి త్వరిగతగిన పరిష్కరించేందుకే 'జగనన్నకు చెబుదాం' నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో చేపట్టిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆర్‌డీఓ మనోజ్‌కుమార్‌రెడ్డి, జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డితో కలిసి అర్జీలు స్వీకరించారు. జేసీ మాట్లాడుతూ వివిధ సమస్యలపై మొత్తం 137 వినతులు అందాయన్నారు. వీటిని సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు చేపడు తున్నామని వెల్లడించారు. 15 రోజుల తర్వాత మళ్లీ పరిశీలించనున్నట్లు వివరించారు. కార్య క్రమంలో పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, ఎంపీపీ అమరావతి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్, హౌసింగ్ పీడీ పద్మనా భం, డీఎస్‌ఓ శంకర్, వ్యవసాయ, పశుసంవర్ధ కశాఖ అధికారులు మురళీకృష్ణ, ప్రభాకర్, సాంఘిక సంక్షేమశాఖ అధికారి రాజ్యలక్ష్మి, మైనారిటీ వెల్ఫేర్ అధికారి చిన్నారెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

'తల్లీబిడ్డ' సేవలపై సమీక్ష



మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ ప్రభావతీదేవి

చిత్తూరు రూరల్: తల్లీబిడ్డ వాహన సేవలపై డీఎంహెచ్‌ఓ ప్రభావతీదేవి సమీక్షించారు. శుక్రవారం చిత్తూరులోని డీఎంహెచ్‌ఓ కార్యాల యంలో అధికారులతో సమావేశం నిర్వహిం చారు. ఆమె మాట్లాడుతూ తల్లీబిడ్డ వాహనం 102 ప్రయోజనాలపై గర్భిణులు, బాలిం తలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఏఎ న్‌ఎంలు, ఆశ వర్కర్లపై ఉందని స్పష్టం చేశారు. హైరిస్క్ గర్భిణులను 102 ద్వారా ఆస్పత్రులకు తీసుకెళ్లి ఐరన్, సుక్రోజ్ అందిం చవచ్చని వెల్లడించారు. ప్రసవ సమయానికి ముందే ఆస్పత్రికి తీసుకెళ్లడానికి కూడా ఈ వాహనం ఉపయోగపడుతుందని తెలిపారు. శిశువు పుట్టగానే వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని ఆదేశించారు. సమావేశంలో అధికారులు వెంకటప్రసాద్, సుదర్శన్, జార్జ్, గుణశేఖర్, రేణుక ప్రభ పాల్గొన్నారు.

సీజనల్ జ్వరాలపై అప్రమత్తం



సూచనలిస్తున్న మలేరియా నివారణాధికారి

చిత్తూరు రూరల్: సీజనల్ జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా నివారణ అధికారి శ్రీనివాసులు కోరారు. శుక్ర వారం చిత్తూరులోని ఎల్‌బీ పురం, మాపాక్షి ప్రాంతాల్లో నిర్వహించిన ఫ్రైడే.. డ్రైడేను ఆయన పరిశీలించారు. పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో ఫాగిం గ్ చేయించారు. కార్యక్రమంలో రామకృష్ణ, పీరు సాహెబ్, నారాయణ, మనోహర్, రాణి పాల్గొన్నారు.

పీఓఎస్ మిషన్ల పంపిణీ



పీఓఎస్ మిషన్ అందిస్తున్న డీపీఓ లక్ష్మి

చిత్తూరు కార్పొరేషన్: గ్రామీణ ప్రాంతాల్లో పీఓ ఎస్ మిషన్ల ద్వారా ప్రజల నుంచి పన్నులు, ఇతర రుసుములు వసూలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి ఆదేశించారు. శుక్రవారం చిత్తూరులోని డీపీఓ కార్యాలయం లో పంచాయతీ కార్యదర్శులకు పీఓఎస్ మిషన్లు పంపిణీ చేశారు. నూతన సేవలపై గ్రామీణులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ మేరకు పంచాయతీ కార్యాలయాల్లో సమా వేశాలు నిర్వహించాలని సూచించారు. ఇకపై పల్లెల్లో క్యాష్‌లెస్ సేవలు అందించాలని కోరారు. ఇంటి పన్నులు, భవన నిర్మాణ అను మతులు, కొళాయి సర్వీసులు తదితరాలకు పీఓఎస్ మిషన్ ద్వారా చెల్లింపులు జరగాలని స్పష్టం చేశారు. సేవా రుసుములను సైతం యూపీఐ లేదా ఏటీఎం కార్డుల ద్వారా తీసుకో వాలని తెలిపారు.

జైత్రయాత్ర



బస్సు యాత్రకు తరలివచ్చిన జనసందోహం (ఇన్‌సెట్) కార్యకర్త ఉత్సాహం

వైఎస్సార్‌సీపీ తలపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర దిగ్విజయంగా సాగింది. తిరు పతిలో ఎటు చూసినా జన సునామీని తలపించింది. సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులు స్వచ్ఛందంగా కదలిరావడం ప్రత్యేకతను సంతరించుకుంది. జై జగన్ నినాదాలతో ఆధ్యాత్మిక నగరం ప్రతిధ్వనిం చింది. కనీవిని ఎరుగని రీతిలో మహిళా లోకం తరలివచ్చింది. నేతల ప్రసంగాలను యువత ఆసక్తిగా ఆలకించడం.. తిరునగరి అభివృద్ధిని వివరిస్తుండగా చప్పట్లతో హర్షాతిరేకాలు వ్యక్తం చేయడం నాయకుల్లో సంతోషాన్ని నింపింది. పెత్తందారులు.. పేదల మధ్య జరుగుతున్న కురుక్షేత్ర యుద్ధంలో జైత్రయాత్ర కొనసాగడం తథ్య మని.. జగనన్నను మరోసారి ముఖ్యమం త్రిని చేసుకుంటామని ప్రతినబూనింది.

- తిరుపతిలో ఘనంగా సామాజిక సాధికార బస్సు యాత్ర
- స్వచ్ఛందంగా తరలివచ్చిన జనం
- కిక్కిరిసిన వీధులు
- ఆలోచింపజేసిన నేతల ప్రసంగాలు

తిరుపతి తుడా, తిరుపతి మంగళం: 'రాజకీయాల్లోకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పైరవీలతో రాలేదు.. ఓ ఫైటర్‌గానే వచ్చి ప్రజాదరణ పొంది నాయకుడయ్యారు' అని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం తిరుపతిలో చేపట్టిన సామాజిక సాధి కార బస్సు యాత్ర దిగ్విజయంగా ముగిసింది. భూమన మాట్లాడుతూ రాజకీయాల్లోకి వచ్చిన అన తికాలంలోనే ప్రజామద్దతుతో ఉన్నతశిఖరాలను అధిరోహించిన ఘనత జగనన్నకే దక్కుతుంద న్నారు. సామాజిక న్యాయం కోసం రాజీలేని నిర్ణ యాలు తీసుకున్నారని కొనియాడారు. ప్రజలకు ఇచ్చిన మాట కోసం, తండ్రి ఆశయ సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తూ ప్రజారంజకంగా పాలన అం దిస్తున్నారన్నారు. బడుగుబలహీన వర్గాల ఆశాజ్యో తిగా జగనన్న చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు రాజకీయ, సామా జిక, ఆర్థిక అంశాల్లో అగ్రస్థానాన్ని కట్టబెట్టిన జగన న్నకు అండగా నిలవాల్సి అవసరం ఆసన్నమైం దన్నారు. బీసీలంటే బ్యాక్‌బోన్ అని గుర్తించి అగ్ర స్థానం కల్పించారని గుర్తుచేశారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమ ల్లి రామ్‌కుమార్‌రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, పార్టీ నగర అధ్యక్షుడు పాలగిరి ప్రతాప్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, ఎస్సీసెల్ జిల్లా అధ్య క్షులు నల్లాని బాబు, కో–ఆప్షన్ సభ్యులు ఇమామ్ సాహెబ్, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అజయ్‌కుమార్, సేవాదళ్ కో– ఆర్డినే టర్ తలారి రాజేంద్ర, కార్పొరేటర్లు, వివిధ సంస్థల చైర్మన్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే భూమన, అభినయ్‌రెడ్డి

అభినవ అంబేడ్కర్ జగన్

రాష్ట్రంలో సామాజిక న్యాయం విరాజిల్లుతోం ది.సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మాటల్లో కాకుండా చేతల్లో సామాజిక న్యాయాన్ని తీసుకొచ్చారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చాక తొలిసారి రాష్ట్రంలో అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన సాగు తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను గుర్తించి వారి ఎదుగుదలకు పెద్దపీట వేసిన ఘనత జగనన్నకే దక్కుతుంది. తిరుపతిలో సామాజిక సాధికార యాత్ర ఓ ఉద్యమంలా సాగింది. 40 ఏళ్లలో ఎవ్వరికీ సాధ్యంకాని విధంగా తిరుపతి అభివృద్ధి నాలుగేళ్లలో పట్టాలెక్కించిన ఘనత అభినయ్‌రెడ్డికే దక్కుతుంది.
– కళత్తూరు నారాయణస్వామి, ఉపముఖ్యమంత్రి

అర్హత ఉంటేనే నా బిడ్డను గెలిపించండి

నాకు ఏమాత్రం పుత్రవాత్సల్యం లేదు. నాకు బిడ్డలే వద్దనుకున్న దశలో చాలా ఆలస్యంగా అభిన య్ పుట్టాడు. రాజకీయ వారసత్వంగా కాకుండా అతనిలో ఉన్న విజన్, కమిట్‌మెంట్‌ను గుర్తిం చాను. డిప్యూటీ మేయర్‌గా జగనన్న చిన్న అవ కాశం కల్పించారు. అనతికాలంలోనే తిరుపతి అభి వృద్ధికి అభినయ్ చేసిన ప్రతిపాదనలు, నగర దశను మార్చాయి. మాస్టర్‌ప్లాన్ రోడ్ల అభివృద్ధితో నగరం మరో ఐదు వేల ఎకరాల్లో విస్తరిస్తోంది. తద్వారా నగరానికి కనెక్టివిటీ పెరిగింది. ట్రాఫిక్ కష్టాలు తగ్గుముఖం పట్టాయి. తిరుపతి అభివృ ద్ధిపై అభినయ్‌కి ఉన్న చిత్తశుద్ధిని నగరవాసులు గుర్తించారు. నా బిడ్డకు అర్హత ఉంటేనే రాబోయే ఎన్నికల్లో గెలిపించండి. మంచివాడైతేనే అక్కున చేర్చుకుని ఆదరించండి. – భూమన కరుణాకరరెడ్డి, టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే



పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీ విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే భూమన



గుండెల నిండా అభిమానం



మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి



జగనన్న వెంటే అంటున్న దివ్యాంగుడు

విద్య.. క్రీడలకు సమ ప్రాధాన్యం

- వ్యాయామంతో ఆరోగ్యం
- జోనల్ స్థాయి ఆటల పోటీల ప్రారంభోత్సవంలో మంత్రి పెద్దిరెడ్డి



క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

చౌడేపల్లె : విద్యతోపాటు క్రీడలకు సైతం సమ ప్రాధాన్యమివ్వాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం చౌడేపల్లెలోని విజ యవాణి రెసిడెన్షియల్ స్కూల్ మైదానంలో గ్రిగ్ మెమోరియల్ పుంగనూరు జోనల్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పుంగ నూరు, చౌడేపల్లె, సోమల,సదుం, పులిచెర్ల, రొంపి చెర్ల, పెద్దపంజాణి మండలాలనుంచి పెద్దసం ఖ్యలో తరలివచ్చిన క్రీడాకారులను ఉద్దేశించి మం త్రి మాట్లాడారు. వ్యాయామం ప్రతి ఒక్కరికీ అవ సరమని, దీంతో ఆరోగ్యంగా జీవనం సాగించ వచ్చని తెలిపారు. క్రీడా పోటీలను విద్యార్థులు స్పోర్టివ్‌గా తీసుకోవాలని, ఓడిన వారు నిరుత్సాహ పడకుండా రెట్టింపు ఉత్సాహంతో మరింతగా సాధన చేయాలని సూచించారు. ఇప్పటికీ గ్రామీణ విద్యార్థులే క్రీడల్లో ఉత్తమంగా రాణిస్తుంటారని, ప్రతిభ గల వారిని ఉపాధ్యాయులు గుర్తించి ప్రోత్స హించాలని కోరారు. విద్యతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉద్యోగావకాశాల్లోనూ ప్రాధాన్యం పొందవచ్చని వెల్లడించారు. క్రీడాకారులు ఉన్నత స్థాయి పోటీ లకు వెళ్లేందుకు తమ వంతు సహకారం అంది స్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో విజయ వాణి విద్యాసంస్థల కరస్పాండెంట్ నాయుని చం ద్రశేఖర మూర్తి, నాయుని గురుశేఖర మూర్తి, నాయుని మహేష్, జెడ్పీటీసీ సభ్యుడు దామోదర రాజు, ఎంపీపీ రామమూర్తి, వైస్ ఎంపీపీలు సుధా కర్‌రెడ్డి, నరసింహులు యాదవ్, మాజీ ఎంపీపీలు అంజిబాబు, రెడ్డిప్రకాష్, రుక్మిణమ్మ, బోయకొండ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మిద్దింటి శంకర్ నారా యణ, యువ కాపు నాడు రాష్ట్ర అధ్యక్షుడు మిద్దింటి కిషోర్ బాబు, ఎంపీడీఓ సుధాకర్,ఎంఈఓలు కేశవరెడ్డి, తిరుమలమ్మ, పీడీలు రామచంద్ర, వెం కటేష్ పాల్గొన్నారు.

పకడ్బందీగా 'ఉపాధి' పనులు

ఐరాల : మండలంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను కేంద్ర జలశక్తి అభియాన్ కమిటీ సెంట్రల్ నోడల్ ఆఫీసర్ సచీంద్రకుమార్ పట్నా యక్, శాస్త్రవేత్త సోమేంద్రసింగ్ పరిశీలించారు. డ్వామా పీడీ గంగాభవానీతో కలిసి శుక్రవారం వడ్రాంపల్లె, కామినాయనపల్లె, చినకాంపల్లె, పాతపాళ్యం, రెడ్డివారిపల్లె, కాణిపాకం, మిట్టూరు గ్రామాల్లో పర్యటించారు. ఉపాధి పనులను పకడ్బం దీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముందుగా రెడ్డి వారిపల్లెలో డ్రాగన్‌ఫ్రూట్ సాగు చేస్తున్న రాజారెడ్డిని వారు అభినందించారు. పండును రుచి చూసి సంతృ ప్తి వ్యక్తం చేశారు. పాతపాళ్యంలో రోజా పూల సాగును పరిశీలించి, ఉపాధి కింద మరిన్ని పూల తోటలను పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కామినాయనపల్లెలో వాటర్ హార్వెస్టర్ స్ట్రక్చర్, జల జీవన్ మిషన్ పథకం కింద చేపట్టిన తాగు నీటి ట్యాం క్‌ను తనిఖీ చేశారు. నీటి వనరుల సంరక్షణపై ప్రణా ళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. వర్షపు నీరు వృథా కాకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలన్నారు. మిట్టూరులో మామిడి తోటలు, కాణిపాకంలో డ్వామా నర్సరీ పరిశీలిం చారు. వడ్రాంపల్లెలో అమృత్ సరోవర్‌లో భాగంగా చెరువు పనులు సందర్శించారు. చెరువు గట్లపై ఫల సాయాన్ని ఇచ్చే మొక్కలు పెంచాలని కోరారు. అనం తరం కొబ్బరి మొక్కలను నాటారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద నిర్మిం చిన సచివాలయాలు, రైతు భరోసా కేంద్ర భవనా లను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీడీ సునీల్, ఎంపీడీఓ నాగరాజు, ఏపీఓ సంధ్య పాల్గొన్నారు.



డ్రాగన్‌ఫ్రూట్ తోటను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

సస్యరక్షణ తప్పనిసరి

పెనుమూరు(కార్వేటినగరం): మామిడి సాగులో సస్య రక్షణ చర్యలను తప్పనిసరిగా పాటించాలని జలశక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ అధికారి సచీంద్రకు మార్ పట్నాయక్ తెలిపారు. శుక్రవారం మండలం లోని మఠంపల్లె దళితవాడ రైతులు సాగు చేస్తున్న మామిడి తోటను శాస్త్రవేత డాక్టర్ సోమరేంద్రసిం గ్‌తో కలసి సందర్శించారు. ఆయన మాట్లాడుతూ పండ్ల తోటల సాగుకు ప్రభుత్వం చేయూతనిస్తోంద న్నారు. మెట్ట భూముల్లో వాణిజ్య పంటలను సాగు చేస్తే లాభాలు పొందవచ్చని సూచించారు. అనం తరం లక్కలపూడివాండ్లలో సాగుతున్న అమృత్ సరోవర్ పనులను పరిశీలించారు. డ్వామా పీడీ గం గాభవానీ, ఏపీడీ సుబ్రమణ్యం, ఎంపీడీఓ నీలకంఠే శ్వర్‌రెడ్డి, ఏపీఓ మీనాకుమారి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివా రణే లక్ష్యంగా కృషి చేయాలని కలెక్టర్ షణ్మోహన్ స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లో రోడ్డు ప్రమాదాల నివారణ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమా దాలను అరికట్టేందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కుప్పం–పలమనేరు జాతీయ రహదారిలో 8, బెంగ ళూరు–చెన్నై 11, చిత్తూరు–కడప 2, చెన్నై–తి రుపతి 2, చిత్తూరు–తిరుపతి 1, చిత్తూరు–పు త్తూరు జాతీయ రహదారిలో 2 బ్లాక్ స్పాట్‌లు గుర్తించినట్లు వివరించారు. ఆయా ప్రాంతాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్లకు ఇరువైపుల గ్రానైట్ వేస్ట్ వేస్తే క్రిమినల్ కేసులు పెట్టాలని కోరారు. సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి చైతన్య కుమార్‌రెడ్డి, ఎన్‌హెచ్ అధికారులు వెంకటరత్నం, కార్తీక్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ ఉమా మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షణ్మోహన్

ఎప్పటికప్పుడు పీఎఫ్ ఖాతాల అప్‌డేట్

చిత్తూరు కార్పొరేషన్: జెడ్పీ పరిధిలోని ఉద్యోగులు, ఉపాధ్యాయుల పీఎఫ్ వివరాలను ఆన్‌లైన్‌లో ఎప్ప టికప్పుడు అప్‌డేట్ చేయాలని సీఈఓ ప్రభాకర్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం జెడ్పీ కార్యాలయంలోని పీఎఫ్ విభాగాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. జెడ్పీ పీఎఫ్ ఆన్‌లైన్ పోర్టల్‌లో సిబ్బంది వివరాలు కనిపించకపోవడంతో సంబంధిత రికార్డు లను పరిశీలించారు. ప్రతి ఒక ఉద్యోగి పీఎఫ్ వివ రాలు అందుబాటులో ఉంచాలన్నారు. అవసర మైతే డీడీఓ, ఎంఈఓల నుంచి సమగ్ర సమాచారం తెప్పించుకోవాలని సూచించారు. లోన్ దరఖాస్తు చేసుకున్న వారికి సకాలంలో అందేలా చూడాలని స్పష్టం చేశారు.



రికార్డులు పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి

అతివలదే ఆధిపత్యం!

- ముసాయిదా ఓటరు జాబితా విడుదల
- జిల్లాలో మొత్తం ఓటర్లు : 15,49,152
- మహిళలు : 7,81,976
- పురుషులు : 7,67,068
- ఇతరులు : 108

చిత్తూరు కలెక్టరేట్ : ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శుక్రవారం కలెక్టరేట్ అధికారులు ముసా యిదా ఓటరు జాబితా విడుదల చేశారు. ప్రక్రి యను కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ శ్రీని వాసులు, డీఆర్‌ఓ రాజశేఖర్ పర్యవేక్షించారు. జాబితా ప్రకారం జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజ కవర్గాల్లో మొత్తం 15,49,152 మంది (సర్వీసు ఓట్లతో కలిపి) ఓటర్లు ఉన్నారు. అందులో పురు షులు 7,67,068, మహిళలు 7,81,976, ఇతరులు 108 మంది ఉన్నట్లు పేర్కొన్నారు. పురుషుల కంటే 14,908 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. ఈ ఏడాది జనవరి 5 వ తేదీన విడుదల చేసిన తుది ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో 15,43,730 మంది ఓటర్లు ఉండేవారు. ప్రస్తుతం 5,422 మంది ఓటర్లు పెరిగారు.

కార్యాలయాల్లో జాబితా..

నియోజకవర్గాల వారీగా ఓటరు ముసాయిదా జాబి తాను ఆర్డీఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో అం దుబాటులో ఉంచారు. జాబితాపై అభ్యంతరాలు తెలిపే అవకాశం కల్పించారు. డిసెంబర్ 26 వ తేదీ వరకు క్లెయిమ్స్ స్వీకరించనున్నారు. అనం తరం 2024 జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబి తాను విడుదల చేయనున్నారు.



ఓటరు నమోదుకు ప్రత్యేక కార్యక్రమం

నవంబర్ 4, 5, డిసెంబర్ 2,3 తేదీల్లో ఓటరు నమో దుకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఆయా తేదీల్లో జిల్లాలోని మొత్తం 1,767 పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌ఓలు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించను న్నారు. ఆ సమయంలో 2024 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. దరఖాస్తుదారు రెండు ఫొటోలు, వయసు ధ్రువీక రణ కోసం పదో తరగతి మార్కుల లిస్ట్, నిరక్షరా స్యులైతే ఆధార్‌కార్డు, నివాస ధ్రువీకరణ పత్రం, లేదా విద్యుత్ బిల్లు అందించాల్సి ఉంటుంది. కొత్త ఓటర్లు ఫారం– 6, విదేశాల్లో ఉంటున్న వారు ఫారం – 6ఏ, చిరునామా మార్పు, వివరాల సవరణకు, వైకల్యం గుర్తింపునకు ఫారం–8ను వినియోగించుకో వాలి. ఫారం–7 ద్వారా జాబితాలో అభ్యంతరాలు, పేరు తొలగింపు చేసుకోవచ్చు.

సద్వినియోగం చేసుకోవాలి



ఎన్నికల కమిషన్ ఇచ్చిన అవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకో వాలి. 18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి. జాబితాపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా రాజకీయ పార్టీల ప్రతినిధులు, సాధారణ ప్రజలు తహసీల్దార్ కార్యాలయాల్లో, బీఎల్‌ఓలకు ఫిర్యాదు చేయవచ్చు. నిర్దేశించిన తేదీల్లో బీఎల్‌ఓలు పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉంటారు.
– షణ్మోహన్, కలెక్టర్, చిత్తూరు

క్లుప్తంగా

ఎంపీడీఓకు ఉద్యోగోన్నతి



శ్రీదేవికి ఉత్తర్వులు అందిస్తున్న సీఈఓ ప్రభాకర్‌రెడ్డి

చిత్తూరు కార్పొరేషన్: జీడీనెల్లూరు ఎంపీడీఓ శ్రీదేవికు డీఎల్‌డీఓగా ఉద్యోగోన్నతి లభించింది. శుక్రవారం ఈ మేరకు జెడ్పీ కార్యాలయంలో సీఈఓ ప్రభాకర్‌రెడ్డి చేతులమీదుగా ఆమె ఉత్తర్వులు అందుకున్నారు.

జనావాసంలోకి కొండచిలువ

- రాళ్లతో కొట్టి చంపిన స్థానికులు



గంగవరం: మండలంలోని సాయినగర్‌లో ఉన్న సెకండ్ వైఫ్ హోటల్ వద్దకు శుక్రవారం రాత్రి కొండ చిలువ వచ్చింది. దాదాపు 7 అడుగుల పొడవైన కొండచిలువను గమనించిన స్థానికులు భయాందోళనకు గురై పరుగులు తీశారు. కొంతమంది యువకులు రాళ్లతో కొట్టి చంపేశారు.

మహిళ హత్య కేసులో నిందితుల అరెస్ట్

- 110 గ్రాముల బంగారు ఆభరణాలు.. రూ.2.25లక్షల నగదు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రిషాంత్‌రెడ్డి

చిత్తూరు అర్బన్: ఒంటరిగా జీవిస్తున్న మహిళను ఎలా హత్య చేయాలి..? తర్వాత పోలీసుల నుంచి ఎలా తప్పించుకోవాలి..? అనే విషయాలను సినిమాల్లోని క్రైమ్ సన్నివేశాలను చూసి ఓ స్కెచ్ వేసి హత్య చేసిందో గ్యాంగ్. ఏ కథలోనైనా నేరం చేసినవాళ్లు పోలీసుల కళ్లుగప్పలేరనే అంశాన్ని మాత్రం కనిపెట్టలేకపోయిందా ముఠా. చివరకు పోలీసులకు చిక్కి కటకటాల పాలయ్యారు. వివరాలు.. కుప్పంలో పది రోజుల క్రితం సూర్యకాంత (54) అనే మహిళను హత్య చేసిన నిందితులు కె.పూర్ణచందు (23), ఆర్.సంపత్ (23), ఆర్.మురళి (24), ఎస్.నవీన్‌కుమార్ (24), తిరుపతి (25), ఎం.దినేష్ (23)ను కుప్పం పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం చిత్తూరులోని పోలీసు అతిథిగృహంలో పలమనేరు డీఎస్పీ సుధాకర్‌రెడ్డి, స్పెషల్‌బ్రాంచ్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, కుప్పం సీఐ శ్రీధర్‌తో కలిసి ఎస్పీ వై.రిషాంత్‌రెడ్డి కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. కుప్పం మండలం యలజనూరు గ్రామంలో ఈనెల 17వ తేదీన సూర్యకాంత అనే మహిళ హత్యకు గురైంది. గుర్తుతెలియని వ్యక్తులు ఆమెను ఇంట్లో చంపేసి, నగలు, నగదుతో అపహరించినట్లు మృతురాలి కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై సీఐ శ్రీధర్ , ఎస్‌ఐ శివకుమార్ బృందంతో కలిసి దర్యాప్తు ప్రారంభించగా పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. కుప్పం పట్టణానికి చెందిన పూర్ణచందు తండ్రి కామప్ప కొన్నాళ్ల క్రితం సూర్యకాంత భర్త శ్రీనివాస్ వద్ద రూ.7లక్షలు అప్పు చేసి ఓ స్థలం కొనుగోలు చేశాడు. కొంతకాలానికి శ్రీనివాస్ మరణించడంతో సూర్యకాంత తన భర్త ఇచ్చిన నగదును చెల్లించాలని కామప్పను ఒత్తిడి చేసింది. దీంతో పూర్ణచందు తమ స్థలం అమ్మేసి ఆమెకు నగదు ఇచ్చేశాడు. అప్పటి నుంచి సూర్యకాంత తన వద్ద ఉన్న నగదును వడ్డీలకు ఇస్తూ జీవనం సాగించేది. పూర్ణచందు మాత్రం బెంగళూరు వెళ్లిపోయి విలాసాలు, వ్యసనాలకు అలవాటు పడిపోయాడు. చివరకు ఆర్థిక ఇబ్బందుల తలెత్తడంతో సూర్యకాంతాన్ని చంపేసి ఆమె వద్ద ఉన్న నగదు, నగలను దోచుకోవాలని ప్లాన్ వేశాడు. అనుకున్నదే తడవుగా కుప్పంలోని తన స్నేహితులు ఆర్.సంపత్, ఆర్.మురళి, ఎస్.నవీన్‌కుమార్, తిరుపతి, తమిళనాడు తిరుపత్తూరుకు చెందిన మరో స్నేహితుడు ఎం.దినేష్‌తో కలిసి పథకం పన్నాడు. తర్వాత అందరూ కలిసి వివిధ రకాల క్రైమ్ సినిమాలను చూసి పక్కాగా ప్లాన్ సిద్ధం చేసుకున్నారు. అనంతరం 17వ తేదీన సూర్యకాంతం ఇంటికి వెళ్లి ఆమెను మాటల్లోకి దింపారు. హఠాత్తుగా ఆమెపై పడి గొంతుకు తాగు బిగించి చంపేశారు. మృతదేహంపై ఉన్న నగలు, బీరువాలోని ఆభరణాలు, రూ.2.25లక్షల నగదును తీసుకుని అక్కడ నుంచి పారిపోయారు. ఎట్టకేలకు కుప్పం ప్రభుత్వాస్పత్రి సమీపంలో పోలీసులకు పట్టుబడ్డారు. ఈ క్రమంలో నిందితుల నుంచి 110 గ్రాముల బంగారు నగలు, రూ.2.25లక్షల నగదు, హత్య కోసం చోరీ చేసిన ద్విచక్రవాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు ఛేదించడంలో ప్రతిభ కనబరచిన పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించి నగదు రివార్డులు అందజేశారు.

క్రీడాకారులకు అభినందన



క్రీడాకారులను అభినందిస్తున్న కలెక్టర్ షణ్మోహన్

చిత్తూరు కలెక్టరేట్ : ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్రీడల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులను కలెక్టర్ షణ్మోహన్ శుక్రవారం అభినందించారు. ఈ నెల 17 నుంచి 19 వ తేదీ వరకు ఢిల్లీలో ఖోఖో పోటీల్లో జిల్లాకు చెందిన ముత్తు, సురేష్, దేవేంద్ర పాల్గొని రజత పతకం సాధించారు. ఈ క్రమంలో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని పతకాలు అందుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో చీఫ్ కోచ్ బాలాజీ, పీఈటీ శరత్ పాల్గొన్నారు.

మోడల్ పరీక్ష నిర్వహణ తప్పనిసరి



మాట్లాడుతున్న డీఈఓ విజయేంద్రరావు

చిత్తూరు కలెక్టరేట్ : స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే మోడల్ పరీక్ష తప్పనిసరిగా నిర్వహించాలని డీఈఓ విజయేంద్రరావు ఆదేశించారు. శుక్రవారం జెడ్పీ సమావేశమందిరంలో స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్ష నిర్వహణపై ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులకు ఓరియెంటేషన్ కార్యక్రమం చేపట్టారు. డీఈఓ మాట్లాడుతూ నవంబర్ 3వ తేదీన అచీవ్‌మెంట్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని స్పష్టం చేశారు. అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా చేసుకోవాలని చెప్పారు. గుర్తించిన 749 పాఠశాలల్లో కచ్చితంగా పరీక్ష జరిపించాలని సూచించారు. లేకుంటే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉమ్మడి పరీక్షల విభాగం సెక్రటరీ హేమారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులోని నైపుణ్యాల పరిశీలనకు జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారి జయప్రకాష్, డైట్ కళాశాల అధ్యాపకుడు ప్రభాకర్‌రాజు పాల్గొన్నారు.

'పది' పరీక్ష ఫీజు చెల్లింపునకు షెడ్యూల్

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లింపునకు ప్రభుత్వం షెడ్యూల్ జారీ చేసిందని డీఈఓ విజయేంద్రరావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది మార్చిలో నిర్వహించనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. షెడ్యూల్ ప్రకారం అన్ని సబ్జెక్టులకు కలిపి (రెగ్యులర్) విద్యార్థులు నవంబర్ 10వ తేదీలోపు రూ.125 చెల్లించాలని వెల్లడించారు. ఆన్‌లైన్ విధానంలో పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల నామినల్ రోల్స్‌ను తప్పనిసరిగా సమర్పించాలన్నారు. రూ.50 అపరాధ రుసుంతో నవంబర్ 16 వరకు, రూ.200లతో 22 వరకు, రూ.500లతో నవంబర్ 30వ తేదీ వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. నిర్దేశిత మొత్తం కాకుండా అధికంగా ఫీజు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.





అభాగ్యుడికి 'ఆశ్రయం'



భూమి పూజ చేస్తున్న మేయర్ అముద, లోకేష్‌రెడ్డి

చిత్తూరు అర్బన్: తల్లిదండ్రులు కోల్పోయిన అభాగ్యుడికి వైఎస్సార్‌సీపీ నేత, ఎల్‌బీఐ లోకేష్‌రెడ్డి ఆశ్రయం కల్పించేందుకు చర్యలు చేపట్టారు. ఉచితంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించారు. శుక్రవారం ఈ మేరకు చిత్తూరు మేయర్ అముదతో కలిసి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. నగరంలోని జానకారపల్లెకు చెందిన పునీత్ కొన్నేళ్లుగా పిన్ని వద్దే ఉంటున్నాడు. ఆమె సక్రమంగా పట్టించుకోకపోవడంతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న లోకేష్‌రెడ్డి తన అభయ సాయి ట్రస్టు ఆధ్వర్యంలో చేయూతనందించేందుకు ముందుకు వచ్చారు. రూ.5 లక్షలతో ఇల్లు నిర్మించేందుకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే పెద్ద హరిజనవాడలో ఒకరికి అభయ సాయి ట్రస్టు కింద లోకేష్‌రెడ్డి ఉచితంగా ఇల్లు నిర్మించి అందించడం విశేషం.

డిప్యూటీ కలెక్టర్ బదిలీ

చిత్తూరు కలెక్టరేట్ : డిప్యూటీ కలెక్టర్ చంద్రశేఖర్‌నాయుడును తిరుపతి జిల్లా ప్రోటోకాల్-2 అధికారిగా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అనంతపురం జిల్లా డిప్యూటీ కలెక్టర్ శంకరయ్యను చిత్తూరు కలెక్టరేట్‌లోని కేఆర్‌ఆర్‌సీ (కోనేరురంగారావు కమిటీ) విభాగంలో నియమిస్తున్నట్లు పేర్కొంది.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

పూతలపట్టు: మండలంలోని వావిల్‌తోట పంచాయతీ పెండగంట్లపల్లెలో శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కనిపించింది. గ్రామానికి చెందిన రైతు శ్రీరాములు తన పొలంలో పడి ఉన్న మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించాడు. వారు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం అంత్యక్రియలు జరిపించారు. వీఆర్‌ఓ ఫిర్యాదు మేరకు ఎఐ సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుండెపోటుతో సబ్ ఇంజినీర్ మృతి



దాసరి వెంకటస్వామి (ఫైల్)

శ్రీరంగరాజపురం : మండలంలోని 49 కొత్తపల్లెమిట్ట గ్రామానికి చెందిన ట్రాన్స్‌కో సబ్ ఇంజినీర్ దాసరి వెంకటస్వామి (56) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. వివరాలు.. తమిళనాడులోని పళ్లిపట్టులో శుభకార్యానికి వెళ్లి వస్తూ నెలవాయి వద్ద గుండె నొప్పి రావడంతో కింద పడిపోయారు. కుటుంబీకులు హుటాహుటిన చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. వెంకటస్వామి కాణిపాకం క్రాస్ వద్ద సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తించేవారు.

అండర్-19 హాకీ, బ్యాడ్మింటన్ జట్ల ఎంపిక

తిరుపతి ఎడ్యుకేషన్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతిలోని ఎస్వీ ఆర్ట్స్ కళాశాల క్రీడామైదానంలో అండర్-19 హాకీ, బ్యాడ్మింటన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా బాలబాలికల జట్ల ఎంపిక పోటీలు జరిగాయి. ఆయా పోటీలకు జిల్లా నలుమూలల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. వీరి మధ్య పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన 18 మంది బాలురు, 18 మంది బాలికలను హాకీ, ఐదుగురు బాలురు, ఐదుగురు బాలికలను బ్యాడ్మింటన్ బాలబాలికల జట్లకు ఎంపిక చేసినట్లు ఎస్‌జీఎఫ్ అండర్-19 జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.జయరామయ్య తెలిపారు.

ప్రాణదాన పథకానికి 26 మంది ఎంపిక

తిరుపతి తుడా: స్విమ్స్‌లో పేద రోగులకు ఉచితంగా శస్త్ర చికిత్సలు చేసేందుకు టీటీడీ ప్రాణదాన పథకం కింద 26 మందిని ఎంపిక చేశారు. ఈ మేరకు స్విమ్స్ డైరెక్టర్ చాంబర్‌లో శుక్రవారం ప్రాణదాన కమిటీ సమావేశమైంది. టీటీడీ జేఈఓ సదాభార్గవి అధ్యక్షతన డైరెక్టర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆధ్వర్యంలో ప్రాణదాన పథకానికి రోగులను ఎంపిక చేసినట్టు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు.

నేడు జిల్లాలో ఆలయాల మూత



వినాయక స్వామి ఆలయం

కాణిపాకం(యాదమరి): కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయానికి శనివారం మూత వేయనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు తెలిపారు. చంద్రగ్రహణం కారణంగా సాయంత్రం 5 నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు మూసి వేయనున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో సేవలు, అభిషేకాలను రద్దు చేయనున్నట్లు వివరించారు. ఆలయ శుద్ధి అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులను దర్శనానికి అనుమతించనున్నట్లు తెలిపారు.

చౌడేపల్లె : చంద్రగ్రహణం కారణంగా శనివారం సాయంత్రం 5 నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు బోయకొండ గంగమ్మ ఆలయం మూసివేయనున్నట్లు ఈఓ చంద్రమౌళి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ శాంతి పూజల అనంతరం అమ్మవారి దర్శనానికి భక్తులను అనుమతించనున్నట్లు వెల్లడించారు.

రైఫిల్ షూటింగ్‌కు 54 మంది విద్యార్థులు



పోటీలకు ఎంపికైన యశ్వంత్ కృష్ణను అభినందిస్తున్న కార్యదర్శి దేవరాజు తదితరులు

తిరుపతి కల్చరల్: జిల్లా స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభతో 54 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీలకు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎస్పీజేఎన్ఎం స్కూల్లో శుక్రవారం అండర్-14, 17, 19 విభాగాలలో జిల్లా స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీలలో అండర్-14 విభాగంలో 18 మంది, అండర్-17 విభాగంలో 18 మంది, అండర్ -19 విభాగంలో 18 మంది మొత్తం 54 మంది ఎంపికైనట్లు ఫెడరేషన్ కార్యదర్శి పి.విజయకుమారి తెలిపారు. జిల్లా స్థాయి పోటీలలో ఎంపికైన వారు ఈనెల 28, 29, 30వ తేదీలలో రాజమండ్రి ఇంటర్నేషనల్ స్కూల్లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. రైఫిల్ షూటింగ్‌కు ఎంపికైన వారిలో మారుతీనగర్, కొర్లగుంట శ్రీవారి హైస్కూల్‌కు చెందిన విద్యార్థి బి.యశ్వంత్ కృష్ణ ఉన్నారు. టీమ్ మేనేజర్ కె.సుధ, స్కూల్ ప్రిన్సిపల్ బాలక్రిష్ణయ్య, పీఈటీ శివ, యాజమాన్యం,విద్యార్థులకు పది రోజులపాటు కోచింగ్ ఇచ్చి తీర్చిదిద్దిన వారిని జాతీయ రైఫిల్ షూటింగ్ అసోసియేషన్ కార్యదర్శి దేవరాజు అభినందలు తెలియజేశారు.



రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

రామచంద్రాపురం: మండలంలోని కేకేవీపురం ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్, యోగా పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం భాస్కర్ తెలిపారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు అభినందనసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26న మునగలపాళెంలో జరిగిన జిల్లాస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో తమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న లక్ష్మీ, శ్రీహిత బాలికల అండర్-14లో, అనిల్ బాలుర అండర్-14లో ప్రతిభ కనబరిచినట్లు చెప్పారు. వీరు నవంబర్ 4, 5, 6 తేదీల్లో నెల్లూరు జిల్లా ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఈ నెల 12వ తేదీన శ్రీకాళహస్తి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి యోగా పోటీల్లో తమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న హితేష్, నిఖిల్ అండర్-14 బాలుర విభాగంలో ఎంపికయ్యారని, వీరు నవంబర్ 1, 2, 3 తేదీల్లో పశ్చిమ గోదావరి జిల్లా వీరవసరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరగబోయే రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో పాల్గొంటారని వివరించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన పీడీ రామకృష్ణను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆయుర్వేదాన్ని ప్రపంచవ్యాప్తం చేయాలి



రుమాశాప్ బామ్‌ను ఆవిష్కరిస్తున్న టీటీడీ జేఈఓ సదా భార్గవి తదితరులు

తిరుపతి కల్చరల్: ఆయుర్వేద వైద్య విధానాన్ని ప్రపంచ వ్యాప్తం చేయాలని టీటీడీ జేఈఓ సదాభార్గవి ఆయుర్వేద వైద్యులకు పిలుపునిచ్చారు. న్యూఢిల్లీకి చెందిన అఖిల భారత ఆయుర్వేద మహాసమ్మేళనం, భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వం శాఖ, టీటీడీ ఎస్వీ ఆయుర్వేద కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో తుడా కార్యాలయం వద్దనున్న కచ్చపి ఆడిటోరియంలో శుక్రవారం ×ఆయుర్వేద పర్వం-2023₹ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. జేఈఓ మాట్లాడుతూ శ్రీవారి ఆశీస్సులతో ఆధ్యాత్మిక నగరమైన తిరుపతి నుంచి ఆయుర్వేదం విస్తృతంగా వ్యాప్తి చెందాలని ఆకాంక్షించారు. టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీనివాస ఆయుర్వేద ఫార్మసీలో 30 ఔషధాలను సొంతంగా తయారు చేస్తున్నట్లు వెల్లడించారు. కేరళలోని ఆయుర్వేద సంస్థలతో ఒప్పందం చేసుకుని ఉన్నత ప్రమాణాలను నెలకొల్పుతామన్నారు.

రుమాశాప్ పెయిన్ బామ్ ఆవిష్కరణ

నరసింగాపురంలోని శ్రీనివాస ఆయుర్వేద ఫార్మసీలో రుమాశాప్ పేరుతో టీటీడీ సొంతంగా తయారు చేసిన పెయిన్ బామ్‌ను ఈ సందర్భంగా జేఈఓ ఆవిష్కరించారు. అదేవిధంగా టీటీడీ ఎస్వీ ఆయుర్వేద కళాశాల అలూమినీ అసోసియేషన్ లోగోను కూడా ఆవిష్కరించారు. దీనికిముందు ఎస్వీ ఆయుర్వేద కళాశాల, ఆయుష్ శాఖ ఇతర సంస్థలు ఏర్పాటు చేసిన ఆయుర్వేద, యునాని, సిద్ధ, హోమియోపతి వైద్య విధానాలకు సంబంధించిన ప్రదర్శనశాలను ఆమె తిలకించారు. ఆయుష్ మంత్రిత్వశాఖ సహాయ కార్యదర్శి బిశ్వజిత్‌కుమార్ సింగ్, రాష్ట్రీయ ఆయుర్వేద విద్యాపీఠం అధ్యక్షుడు డాక్టర్ దేవేందర్ త్రిగుణ, ఆయుష్ సలహాదారుడు డాక్టర్ మనోజ నేసరి, ఎన్‌సీఐఎస్‌ఎం చైర్మన్ డాక్టర్ జయంత్ డియోపూజారి, ఎస్వీ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రేణుదీక్షిత్, అధ్యాపకులు డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి, డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ నారపరెడ్డి, డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ శ్రీహర్ష పాల్గొన్నారు.